నవాబ్‌పేటఉన్నతపాఠశాలకేంద్రంలోకి పరీక్ష రాసేందుకువెళ్తున్న విద్యార్థులు

భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులను తనిఖీ చేసి పంపిస్తున్న ఉపాధ్యాయిని

మాగనూర్‌లో హాల్ టికెట్ నెంబర్ చూసుకుంటున్నవిద్యార్థులు

మొదటి రోజు ప్రశాంతం

- ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు
- పోలీసు బందోబస్తు మధ్య నిర్వహణ
- మహబూబ్‌నగర్‌లో కేంద్రాలను పర్యవేక్షించిన కలెక్టర్ రవినాయక్

పాలమూరు, మార్చి, 18 : పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షలను కలెక్టర్ రవినాయక్, డీఈవో రవీందర్ పర్యవేక్షించారు. మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా 59 పరీక్షా కేంద్రాల్లో 12,711 మంది విద్యార్థులకు 12,688 మంది హాజరుకాగా, 43 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు 27మ ందికిగానూ 21 మంది హాజరయ్యారు.

దేవరకద్రమండలంలో..

దేవరకద్ర, మార్చి18: పదో తరగతి వార్షి క పరీక్షలు సోమవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. దేవరకద్ర మండలం లో మొత్తం 711 మంది విద్యార్థులకు గానూ ఇద్దరు గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి జయశ్రీ తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. మండల కేంద్రంలోని బా లుర పాఠశాలలో ఒకరు, బాలికల ఉన్నత పాఠశాలలో ఒకరు పరీక్షకు గైర్హాజరయ్యారనితెలి పారు.

దేవరకద్రరూరల్,(కౌకుంట్ల), మార్చి 18: కౌకుంట్ల మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మొత్తం 112మంది విద్యార్థులు హాజరయ్యారు. చిన్నచింతకుంట మండలం, చింతకుంటలోని జెడ్పీ హెచ్ఎస్ పరీక్షా కేంద్రంలో 281మంది, వడ్డెమాన్ పరీక్షా కేంద్రంలో 200 మంది విద్యార్థులకు, నలుగురు గైర్హాజరు కాగా, 196 మంది పరీక్ష రాసినట్లు ఆయా పరీక్షా కేంద్రాలఅ ధికారులు తెలిపారు.

మూసాపేటలో..

మూసాపేట, మార్చి 18: పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మూసాపేట జెడ్పీహెచ్ఎస్‌లో మొ త్తం 170 మంది విద్యార్థులకు గానూ 169 మంది హాజరయ్యారని, జానంపేటలో 226 విద్యార్థులకు 225 మంది హాజరయ్యారని ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. అడ్డాకుల పరీక్ష కేంద్రంలో 253మంది విద్యార్థులకుగానూ 251 మంది పరీక్ష రాశారని అడ్డాకుల ఎంఈవో నాగయ్య తెలిపారు. పరీక్షా కేంద్రా ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నర్వ మండలంలో..

నర్వ, మార్చి 18 : పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. నర్వ మండలంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో నర్వ ఉన్నత పాఠశాలలో 209 మంది, కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో 170, పెద్దకడ్మూర్ ఉన్నత పాఠశాలలో 127మందికి 125 మంది హాజరైనట్లు విద్యాధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాలను తాసీల్దార్ మల్లారెడ్డి తనిఖీ చేశారు. కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 144 సెక్షన్ అమలు చేసినట్లు ఎస్సై కురుమయ్య పేర్కొన్నారు.

222 మంది హాజరు..

మాగనూర్, ఏప్రిల్ 18 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పరీక్షకు 222 మంది విద్యార్థులకు గానూ 222 మంది హాజరైనట్లు డీవో నాగార్జున తెలిపారు. అనంతరం పరీక్ష పత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు

నారాయణపేటరూ రల్: బాలికలపా ఠశాల వద్ద బారులుదీరిన విద్యార్థులు

పేర్కొన్నారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, మార్చి18: మండల వ్యాప్తం గా 462మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరవుతున్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 240మంది విద్యార్థులకు గానూ, 239 మంది హాజరయ్యారు. న్యూఎరా హైస్కూల్‌లో 262మంది విద్యార్థులకు అందరూ పరీక్ష రాశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎస్సై శ్రీనివాసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నారాయణపేటలో..

నారాయణపేట రూరల్, మార్చి 18 : జిల్లావ్యాప్తంగా 38 పరీక్షా కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన పదో తరగతి పరీక్షలకు 7,678 మందికి గానూ 7,653 మంది హాజరుకాగా, 25 మంది గైర్హాజరయ్యారని డీఈవో అబ్దుల్‌గని తెలిపారు.

దామరగిద్ద మండలంలో..

దామరగిద్ద, మార్చి 18 : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 241 విద్యార్థులకు గానూ 239మంది హాజరు కాగా, ఇద్దరు గైర్హాజరయ్యారు. కానుకుర్తి పరీక్షా కేంద్రంలో 196 మందికి మొత్తం హాజరైనట్లు పరీక్షా కేంద్రాల బాధ్యులు శంభులింగం, తిరుపతయ్య తెలిపారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, మార్చి 18: మండలంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలతోపాటు పులిమామిడి జెడ్పీహెచ్ఎస్, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రాల్లో సోమవారం 491 మంది విద్యార్థులకుగానూ 490 మంది హాజరైనట్లు ఎంఈవో వెంకటయ్య తెలిపారు. మం డలంలోని చిన్నపొర్ల జెడ్పీహెచ్ఎస్ ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను తాసీల్దార్ మమత సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేశారు.

మక్తల్‌లో..

మక్తల్ టౌన్ మార్చ్ 18: మక్తల్ పట్టణంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి పరీక్షల నిర్వహణ కోసం మక్తల్ పట్టణంలోని 6 సెంటర్లను ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 240, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 240, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200, కేరళ పబ్లిక్ స్కూల్లో 219, బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో 189, అక్షర స్కూల్లో 193 మంది మొత్తం 1281 మంది హాజరయ్యారు. మక్తల్ సీఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు.

కృష్ణలో..

కృష్ణ, మార్చి 18 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పదో తరగతి పరీక్షకు 300 మందికి 299 మంది హాజరయ్యారని విద్యాధికారులు తెలిపారు.

బాలానగర్‌లో..

జడ్చర్ల(బాలానగర్), మార్చి 18 : బాలానగర్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల, రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మొత్తం 631మంది విద్యార్థులకు గానూ ఇద్దరు గైర్హాజరు కాగా, 629మంది పరీక్ష రాసినట్లు అధికారులు తెలిపారు.

జడ్చర్లలో..

జడ్చర్ల టౌన్, మార్చి18 : జడ్చర్ల మండలంలో ఏర్పాటు చేసిన 8 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1,828 మంది విద్యార్థులకు గానూ 1,825 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను ఎంఈవో మంజులాదేవి పరిశీలించారు. జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, మార్చి 18 : మండలంలో 213 మందికి 212మంది టెన్త్ పరీక్షకు హాజరైనట్లు ఎంఈవో వెంకటయ్య సోమవారం తెలిపారు.

నవాబుపేటలో..

నవాబ్‌పేట, మార్చి 18 : మండలంలో మూడు పరీక్షా కేంద్రాల్లో 616 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు నోడల్ అధికారి నాగ్యానాయక్ తెలిపారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, మార్చి 18 : మండలంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్షా కేంద్రాల్లో 302 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు విద్యాధికారులు తెలిపారు.

'పది' విద్యార్థులకు బంపరాఫర్

- 10జీపీఏ సాధిస్తే 10తులాల వెండి

మక్తల్ టౌన్, మార్చి 18 : మక్తల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలో 10 జీపీఏ సాధిస్తే వారికి 10 తులా ల వెండి బహుమతిగా అందిస్తానని బీకేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మక్తల్‌లో విలేకరుల సమావేశంలో ఈ మేరకు ప్రకటించారు. పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 10/10 జీపీఏ సాధిస్తే 10తులాల వెండి అందించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

మరికల్, మార్చి 18 : పదో తరగతి విద్యార్థులకు వేసవితాపం నుంచి ఉపశమనం పొందేందుకు మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో సోమవారం మాజీ సర్పంచ్ గోవర్ధన్, ఎంపీటీసీ గోపాల్, యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్ పంపిణీ చేశారు. పరీక్షలు ముగిసే వరకు మజ్జిగ పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో యువక మండలి సభ్యులు శేఖర్, అనంద్, సురేశ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జములమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

కందూరులో విగ్రహ ప్రతిష్ఠాపనపూ జలు చేస్తున్న భక్తులు

మూసాపేట(అడ్డాకుల), మార్చి 18: మండలంలోని కందూరు గ్రామంలో జములమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థాన శైవాగమ వేదపండితులు అగ్నిప్రతిష్ఠాపన, ధ్వజారోహణ, నీరాజన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 21న అమ్మవారికి బోనాల సమర్పణతో ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు పూర్తవుతాయని చెప్పారు.

అధికారులపై చేయి చేసుకోవడం తగదు

చింతకుంటలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), మార్చి 18: ఎంపీడీవో కార్యాలయ అధికారిపై ఓ ప్రజాప్రతినిధి చేయి చేసుకోవడం సబబు కాదని చిన్నచింతకుంట ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు. కోడేరు మండలంలో మండల పరిషత్ అధికారిపై ఎంపీపీ చేయి చేసుకోవడం దౌర్జన్యానికి నిదర్శనమన్నారు. దీనికి నిరసనగా సోమవారం చింతకుంట మండలం మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎంపీవోపై దాడిని ఖండిస్తూ నిరసన

మాగనూరు, మార్చి 18 : నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం ఎంపీవోపై జరిగిన దాడికి నిరసనగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

సీఏపను రద్దు చేయాలి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 18 : ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సీఏఏ చట్టాన్ని రద్దు చేయాలని ఆల్‌పార్టీ ముస్లిం లీడర్స్ కో ఆర్డినేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ మోసిన్‌ఖాన్ మాట్లాడుతూ ఈ వినతి కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి పంపించాలని కోరారు. ముస్లిం శరణార్థులను చేర్చడానికి సీఏఏని సవరించడం ద్వారా మన లౌకిక ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌హదీ, కార్యదర్శి జాకీర్‌అడ్వకేట్, నాయకులు సమాద్ ఖాన్, ఖుద్దూస్‌బేగ్, నూర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వంట సామగ్రి వితరణ

మక్తల్ టౌన్, మార్చి 18 : మున్సిపాలిటీలోని 5వ వార్డులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి వంట సామగ్రిని అందించినట్లు మాజీ ఎంపీటీసీ వెంకటేష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన తాత్కాలిక చాకలిగేరి ఎంపీపీఎస్‌లో విద్యార్థులకు వంట సామగ్రి అందించినట్లు తెలిపారు.

జిల్లా అధ్యక్షుడికి సన్మానం

ధన్వాడ, మార్చి 18 : ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమించబడిన ధన్వాడ మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ సుంకు ఉమేశ్‌ను సోమవారం మండల కేంద్రంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, సాయిబాబ, రాములు, బాలయ్య, వెంకట్రాములు, కాశయ్య ఉన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

మాగనూరు, మార్చి 18 : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని మండల వైద్యాధికారి విరోజ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సూపర్‌వైజర్ స్వర్ణలత పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన చేశారు.

ప్లాస్టిక్ కవర్ల కట్టడికి స్పెషల్ డ్రైవ్

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 18: పురపాలికశాఖ ఆధ్వర్యంలో ప్లాసిక్ కవర్లపై స్పెషల్ డ్రైవ్ కొనసాగుతున్నది. సోమవారం క్లాక్ టవర్‌లో నిర్వహించిన డ్రైవ్‌లో హెల్త్ అసిస్టెంట్ వజ్రకుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. 120 మైక్రాన్లకు తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానా విధిస్తామన్నారు. దుకాణాదారుడు విధిగా ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, కొత్తవారు తీసుకోవాలని సూచించారు.

వేర్వేరు ప్రమాదాల్లో తీవ్రగాయాలు

నవాబ్‌పేట, మార్చి 18 : మండలంలోని గురుకుంట గ్రామ శివారులో సోమవారం ఉదయం ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడిన ఘటనలో హన్వాడ మండలం గుడిమల్కాపూర్‌కు చెందిన కేశవులు(35) తీవ్రంగా గాయపడ్డాడు. 108 వాహనంలో జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

ఆటోను ఢీకొన్న బైక్..

జడ్చర్ల టౌన్, మార్చి 18 : మండలంలోని కోడ్గల్-లింగంపేట గ్రామాల మధ్యలో ప్రధాన రహదారిపై సోమవారం సాయంత్రం ద్విచక్రవాహనదారుడు ముందు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని ఓవర్ టేక్ చేసే యత్నంలో ఎదురుగా వచ్చిన ఆటోను ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులంతా లింగంపేట గ్రామస్తులుగా గుర్తించారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న ఎస్పీ యోగేశ్‌గౌ తమ్,పో లీసులు

నారాయణపేట, మార్చి 18 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయం నుంచి గణేశ్ మార్గ్ గుండా ఎస్పీ కార్యాలయం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు, ఓటర్లలో ఎలాంటి భయాందోళనలకు తావులేకుండా చేయడంలో భాగంగా పోలీసులు సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, ఐటీబీపీ డిపార్ట్‌మెంట్ కమాండెంట్ అభిమన్యుడు, అసిస్టెంట్ కమాండెంట్ రాజ్‌బీర్‌సింగ్, డీఎస్పీ లింగయ్య, సీఐలు శివశంకర్, కేసరిసింగ్, బోపాల్‌సింగ్, ఆర్ఐ నర్సింహ, ఎస్సై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారిక అవార్డు గ్రహీతకు సన్మానం

సుభాషిణికిఅభి నందనలుతె లుపుతున్నకళా శాల ప్రిన్సిపాల్, సిబ్బంది

జడ్చర్లటౌన్, మార్చి18 : సేవ్‌గర్ల్, చైల్డ్, ముందడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసిన మహిళా సాధికారిక అవార్డును జడ్చర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సుభాషిణి అందుకున్నారు. మహిళా సాధికారత కోసం ఆమె చేపట్టిన కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవార్డు గ్రహీతను కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అకాడమిక్ కోఆర్డినేటర్ రవీందర్ రావు, బొటానికల్ గార్డెన్ సమన్వయకర్త సదాశివయ్య, అధ్యాపకులు అభినందించారు.

జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

పాలమూరు, మార్చి 18 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'జీవ వైవిధ్య పరిరక్షణ-మానవ జీవితంపై ప్రభావం' అనే అంశంపై ఈనెల 23 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాకు 91అభ్యర్థులు ఎంపిక

పాలమూరు, మార్చి 18 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సోమవారం అమర్‌రాజా బ్యాటరీ కంపెనీ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళాను నిర్వహించారు. ఈ మేళాకు 169 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇందులో 91మంది అభ్యర్థులు ఎంపికయ్యారని తెలిపారు.

నిందితుడి రిమాండ్

ధన్వాడ, మార్చి 18 : మండల కేంద్రానికి చెందిన మైనర్ బాలికపై ఆదివారం లైంగికదాడికి పాల్పడిన నిందితుడిని సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన మైనర్ బాలికను ఆదివారం భానుప్రకాశ్ కిడ్నాప్ చేసి లైంగికదాడికి పాల్పడినట్లు బాలిక, బాలికతల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితుడికి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

ఆర్ఐగా నర్సింహ

నారాయణపేట, మార్చి 18 : పట్టణంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నూతన ఆర్ఐ అడ్మిన్‌గా నర్సింహ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని కార్ హెడ్‌క్వార్టర్స్ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన శ్రీకాంత్ టీఎస్ పీఏ హైదరాబాద్ టీసీకి బదిలీ అయ్యారు.

కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో మాలలకు అన్యాయం

దామరగిద్ద, మార్చి 18: కార్పొరేషన్‌లో చైర్మన్లలో ఒక్క పదవి కూడా మాలలకు ఇవ్వలేదని జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు హన్మంతు ప్రకటనలో పేర్కొన్నారు. అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని కులాలకు చైర్మన్ పదవులు ఇచ్చి మాలలను మాత్రం చిన్నమాపు చూస్తున్నారని మండిపడ్డారు. ఉప ముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్క ఉండి కూడా మాలజాతికి ఇప్పించలేదని, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెబుతామన్నారు.

సగర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ధన్వాడ, మార్చి 18 : సమజంలో దుర్భర జీవితం గడుపుతున్న సగరులకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.100కోట్ల నిధులు కేటాయించి ఆదుకోవాలని నారాయణపేట జిల్లా సగర (ఉప్పరి)సంఘం అధ్యక్షుడు ఆంజనేయులుసాగర్, వెంకటయ్యసాగర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వెనుకబడిన కులాలకు చెందిన సగరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆన్నివిధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు వెంకటేశ్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

రోగితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి

మెరుగైన వైద్య సేవలందించాలి

నారాయణపేట టౌన్, మార్చి 18 : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి సూచించారు. సోమవారం పట్టణంలోని అశోక్‌నగర్‌లో ఉన్న యూపీహెచ్‌సీని ఆమె తనిఖీ చేశారు. రికార్డులు, ఫిజియోథెరపీ సెంటర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యుడు నర్సింహారావు, ఫిజియోథెరపిస్ట్ వందన తదితరులు పాల్గొన్నారు.

బీరలింగేశ్వరస్వామి బండారోత్సవం

బీరలింగేశ్వర స్వామిని దర్శించుకున్న దంపతులపై బండారు చల్లుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్, మార్చి 18 : కురుమ కులస్తుల ఆరాధ్యదైవం బీరలింగేశ్వర స్వామి ఉత్సవాలు మండలంలోని నిడుగుర్తిలో కనుల పండువగా కొనసాగుతున్నాయి. సోమవారం భక్తులు మేళతాళాలతో సామూహిక ఊరేగింపులో పాల్గొని బీర లింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కులపెద్దలు దంపతులపై పసుపు బండారును చల్లి ఆశీర్వదించారు. యువకులకు పట్టాభిషేకం చేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు కుల ఆచారం మేరకు గొర్రెలు, మేకలను బలియిచ్చి గ్రామ దేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి, మాజీ సర్పంచులు యశోదమ్మ, నారాయణరెడ్డి, బస్వరాజ్‌గౌడ్, యజ్ఞేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతిచెందిన మహిళ ఆచూకీ లభ్యం

జడ్చర్ల టౌన్, మార్చి 18 : జడ్చర్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని అవుట్‌గేట్ వద్ద మృతిచెందిన మహిళ ఆచూకీ లభ్యమైనట్లు జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. ఆదివారం సాయంత్రం జడ్చర్ల ఆర్టీసీ బస్టాండ్‌లో మృతిచెందిన మహిళ నాగర్‌కర్నూల్ జిల్లా నాగనూలుకు చెందిన నాగరాణి(35)గా గుర్తించారు. ఈమె ఈనెల 16న కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వకుండా స్వగ్రామం నుంచిరాగా, జడ్చర్ల ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆమె మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు. ఆమె ఆధార్‌కార్డు ఆధారంగా వివరాలు తెలుసుకొని కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. నాగరాణి మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

జింకల బెడద నుంచి పంటలను కాపాడాలి

ఊట్కూర్, మార్చి 18 : జింకల బెడ నుంచి పంటలను కాపాడాలని టీపీవీ ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేశ్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడుతూ.. మం డలంలోని బిజ్వార్, పులిమామిడి, ఎర్గట్‌పల్లి, మొగ్దుంపూర్ గ్రామాలతోపాటు పరిసర గ్రామాల్లో జింకల బెడద అధికంగా ఉందని వాపోయారు. రైతులు సాగు చేసిన ధాన్యం పంటలు, కూరగాయల తోటల్లోకి జింకలు గుంపులు గుంపులుగా ప్రవేశించి పంటలను నాశనం చేస్తూ రైతులకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయనన్నా రు. తక్షణమే జింకలను తరలించేందుకు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.

చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 18 : చెత్తరహిత పట్టణంగా మహబూబ్‌నగర్‌ను తీర్చిదిద్దుదామని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. సోమవారం 22వ వార్డు మధురానగర్‌లో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రష్మిత, ప్రశాంత్, కాలనీవాసులు పాల్గొన్నారు.

తెగులు నివారణకు మందుల పంపిణీ

జడ్చర్ల, మార్చి 18 : మండలంలోని నసరుల్లాబాద్‌తండాలో సోమవారం గిరిజన రైతులకు తెగులు నివారణ కోసం పురుగుమందులను వ్యవసాయశాఖ అధికారులు పంపిణీ చేశారు. గిరిజన ఉప ప్రణాళిక కింద నసరుల్లాబాద్‌తండాను ఎంపిక చేశారు. తండా రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంటలో కాండం తొలుచుపురుగు, అగ్గితెగులు నివారణకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

జడ్చర్ల(బాలానగర్), మార్చి 18 : కోడేరు మండ